www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 23 నవంబర్ 2025

5

పశ్చిమ గోదావరి

24 నుంచి రైతన్న మీకోసం వారోత్సవాలు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకూ నిర్వహించే రైతన్న.. మీకోసం వారోత్సవాలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సాగును లాభసాటిగా మార్చడం, రైతులను వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పుల వైపునకు నడిపించడం కార్యక్రమం ఉద్దేశమన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి రైతన్న మీకోసం వారోత్సవాల నిర్వహణలో భాగంగా కలెక్టర్ జిల్లాలోని ఆర్‌డిఒలు, వ్యవసాయ, ఉద్యాన, పశు, మత్స్యశాఖ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంపిడిఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకూ విశ్లేషణ చేసి రాబోయే రబీ, ఖరీఫ్ పంటకు, 26-27 సంవత్సర రబీ పంటకు యాక్షన్ ప్లాన్ తయారు చేసేందుకు రైతు సేవ కేంద్రాల వద్ద గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి సలహాలు సూచనలు సేకరించాలన్నారు. జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఒ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసిఐ కె.మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

భీమవరంలో నిరసన తెలియజేస్తున్న సిఐటియు నేతలు

తాడేపల్లిగూడెంలో గెజిట్ ప్రతులను దహనం చేస్తున్న నేతలు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

సిఐటియు ఆధ్వర్యాన నిరసనల వెల్లువ - గెజిట్ పత్రాలు దహనం

ప్రజాశక్తి - భీమవరం

లేబర్ కోడ్‌లు అమలు చేస్తే ఉద్యమం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ హెచ్చరించారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌ల అమలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గెజిట్ ప్రతులను భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో దహనం శనివారం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజా రామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను కరోనా సమయంలో తయారు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికుల నిరసనలు, ఆందోళనలు చేసిన ఫలితంగా ఇప్పటివరకూ అమలు చేయలేదని తెలిపారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా కోడ్‌ల అమలుకు సిద్ధం కావడం సిగ్గుచేటని విమర్శించారు. లేబర్ కోడ్‌ల అమలు చేయడం ద్వారా పూర్తిగా కార్మిక వర్గాన్ని నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. లేబర్ కోడ్‌ల అమలును ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా మరో ఉద్యమం తప్పదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు, డి.కళ్యాణి, ఇంజేటి శ్రీనివాస్, ఎం.వైకుంఠరావు, డేగల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఉండి: కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉండి మెయిన్ సెంటర్లో సిఐటియు మండల అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 50 కోట్ల మంది కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. మోడీ కార్మికులతో గానీ, కార్మిక సంఘాలతో గానీ చర్చలు జరపకుండా ఏకపక్షంగా కార్మిక యజమానులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మిక హక్కులు తుంగలో తొక్కారని విమర్శించారు. లేబర్ కోడ్‌ల వల్ల ఫిక్స్ టర్మ్ జాబ్స్ యజమాని ఇష్టాయిష్టాలతో పనిచేయాలని, యజమాని ఎప్పుడైనా కార్మికులను తొలగించవచ్చని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం గెజిట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరవల్లి మాధవరావు, రామకూరి వెంకటరత్నం, పెల్లూరి సుబ్రహ్మణ్యం, నక్కా వెంకటేశ్వర్లు, జొన్నల వజ్రం, కాల్వ ఏసు పాల్గొన్నారు.

ఆకివీడులో నిరసన

గెలుపొందడం వల్ల ఇక తనకు ఎదురులేదని మోదీ అనుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లు నోటిపై చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తోందన్నారు. కార్మిక సంఘాలు కనీస వేతనం రూ.26 వేలు అడుగుతుంటే ఏమి తెలియనట్టు మోడీ వ్యవహరించడం సిగ్గు చేటన్నారు.

తణుకులో..

తాడేపల్లిగూడెం : లేబర్ కోడ్‌లు అమలు ఆపకపోతే మరో దేశవ్యాప్త ఉద్యమం తప్పదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లు నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ తాడేపల్లిగూడెం ఆల్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం గెజిట్ ప్రతుల దహనం చేశారు. ఈ సందర్భంగా డిఎన్‌విడి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను కరోనా టైమ్‌లో తయారు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికుల నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు చేసినా ఇప్పటివరకూ అమలు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా లేబర్ కోడ్‌ల అమలుకు సిద్ధం కావడం సిగ్గుచేటని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. చారిత్రాత్మక నిర్ణయాలని ప్రచారం చేసుకుంటూ చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా అమలు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. లేబర్ కోడ్‌ల అమలును ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా మరో ఉద్యమం తప్పదన్నారు. కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, పోతు శ్రీను, షేక్ వల్లీ, రంగా, ప్రజా నాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.

తణుకు : మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాలు పెంచడం కోసమే 4 లేబర్ కోడ్‌లు అమలు చేస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ విమర్శించారు. స్థానిక నరేంద్ర సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో గేజిట్ ప్రతులును దహనం చేసి, నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బీహార్‌లో బిజెపి

సిఐటియు జిల్లా నాయకులు పిఎల్.నర్సింహారావు, అడ్డగర్ల అజయకుమారి, గార రంగారావు, గుబ్బల గోపి, ఎన్.ఆదినారాయణ బాబు, ఎం.రమేష్, సిహెచ్.రామకృష్ణ, శివకుమార్, అర్జి కృష్ణబాబు, అయ్యప్ప, నాగేంద్రకుమార్, రమేష్, రాణి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

గణపవరం : లేబర్ కోడ్‌ల అమలు వెంటనే నిలుపుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఎం.పెంటారావు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెచ్చేట్టి నరశింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.త్రినాథ్, మణికంఠ, అమృతరావు, అయ్యప్ప పాల్గొన్నారు.

ఆకివీడు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు బి.బలరాం డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక దొరగారి చెరువు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి.బలరాం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వాలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. కార్మికులు సాధించుకున్న 29 చట్టాలకు తూట్లు పొడిచి 12 పని గంటల విధానాన్ని పెంచి అన్యాయం చేశాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కార్మికులపై వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఆపరేషన్ ఖగారు పేరుతో నక్సలైట్లను దారుణంగా చంపుతున్నారన్నారు. సిఐటియు నాయకులు కె.తవిటినాయుడు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేపడుతామన్నారు. మండల కన్వీనర్ బొడ్డుపల్లి రాంబాబు మాట్లాడారు. గొర్ల రామకృష్ణ, డోకల.లక్ష్మి, బి.వర్మ, డోకల.రవి, సాకా కిసింజర్, బొక్క కళ్యాణి, గేదెల.లావణ్య, ఎల్.బలరాం, బత్తిలి అప్పారావు, వెంకటేశులు, గౌరీ నాయుడు పాల్గొన్నారు.

ఉండిలో..

ప్రయాణికులకు వసతుల కల్పనలో రాజీ పడొద్దు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ఆర్‌టిసి ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడొద్దని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భీమవరం కొత్త బస్టాండ్, ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో రూ.14.5 లక్షలతో మరమ్మతులు చేసిన మరుగుదొడ్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంగణంలోని అన్ని మరుగుదొడ్లనూ పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించాలన్నారు. పరిశుభ్రమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులకు ఆరోగ్య భద్రత కల్పించిన వారమవుతామన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఆక్యెన్సీ పెరిగిందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్‌టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌విబి.వరప్రసాద్ మాట్లాడుతూ గతంలో సుమారు 25 వేల మంది మహిళలు ప్రతిరోజూ బస్సుల్లో ప్రయాణించే వారని, ఉచిత బస్సు ఏర్పాటు చేసిన తర్వాత సుమారు 38 వేల మంది మహిళలు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఒకటో బ్లాక్‌లో పురుషులకు 4, మహిళలకు 4 మరుగుదొడ్లు, ప్రత్యేకంగా పురుషులకు యూరినల్స్‌కు 6 బ్లాక్‌లు, అలాగే రెండో బ్లాక్ అమలాపురం బస్సు పాయింట్‌లో పురుషులకు 4, మహిళలకు 4 మరుగుదొడ్లు, యూరినల్స్‌కు 6 బ్లాక్స్, పురుషులకు స్నానం చేసే సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ నాగరాణి మొక్క నాటారు. ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిపో మేనేజర్ వై.వేణు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, ఆర్‌టిసి పిఒ ఎల్.గీతవాణి, ఒపిడి ఆర్.బాలసుబ్రహ్మణ్యం, ఎఒ ఎస్‌వి.రావు, అసిస్టెంట్ మేనేజర్ వై.సురేష్ బాబు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బలరాం

ప్రజాశక్తి - కాళ్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరి, ఆక్వా, అరటి, కూరగాయలు, ఆకుకూరల రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేశారు. కాళ్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాళ్ల ధాన్యానికి 500 రూపాయలు అదనంగా ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా రూ.600 బోనస్ ఇచ్చి క్వింటా ధాన్యాన్ని రూ.3 వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం మాసూళ్లు జరుగుతున్నాయని వాతావరణ మార్పుల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం రైతాంగానికి సంచులిచ్చి సహాయపడాలన్నారు. ఆక్వా రైతులు ఇటీవల కాలంలో తీవ్రంగా నష్టపోయారని, ఒకవైపు రొయ్యలకు ధర లేదని, మరో వైపు సీడ్, ఫీడ్ ధరలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఆక్వా రైతులకు రక్షణ లేకుండాపోయిందని విమర్శించారు. నాణ్యమైన సీడ్, ఫీడ్ ఇవ్వాలని, ధరలు నియంత్రించాలని, ప్రతి కౌంట్ రొయ్యలకూ గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అయ్యన్నపాత్రుడు క్షమాపణ చెప్పాలి

స్పీకర్ వ్యాఖ్యలకు ఐద్వా నిరసన

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మహిళలకు క్షమాపణ చెప్పాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పుగాకు పూర్ణ డిమాండ్ చేశారు. మెంటేవారితోటలోని ఐద్వా జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం ఇటీవల విశాఖపట్టణంలో స్పీకర్ మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైజాగ్ టూరిజం అభివృద్ధి చెందాలంటే బీచ్‌లో భార్యాభర్తలు కలిసి పెగ్ వేసే సౌలభ్యం కల్పించాలి, బికినీ సంస్కృతి రావాలి, టూరిస్టులకు బీచ్‌లో పేకాట క్లబ్‌లు ఏర్పాటు చేయాలని వ్యాఖ్యానించడం ఎంతవరకూ సమంజమని ప్రశ్నించారు. టూరిజం అభివృద్ధి చెందాలంటే టూరిజం ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన అయ్యన్నపాత్రుడు తన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినందుకు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షురాలు ఉదయ్‌కుమారి, కేతా పద్మజ, జయప్రభ, సుగుణ, వాళ్లేం హేమలత, బి.యశోద, పావని, సరోజినీ, బి.కళ్యాణి, కృష్ణవేణి, సత్యవతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఐద్వా నేతలు

ప్రణాళికతో మార్కులు 'పది'లం

- విడుదలైన పదో తరగతి పరీక్షల షెడ్యూల్
- 6 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు కసరత్తు
- ఉత్తీర్ణతా శాతం పెంపునకు ఉపాధ్యాయ గణం సమిష్టి కృషి

జువ్వలపాలెం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

ప్రజాశక్తి - కాళ్ల

పదో తరగతి పరీక్షల టైమ్‌టేబుల్ వచ్చేసింది. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో నవంబర్ నెలాఖరులోగా సిలబస్ బోధన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. డిసెంబరు ఆరో తేదీ నుంచి వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నారు. వంద రోజుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు చదివించి వారాంతపు పరీక్షలు నిర్వహిస్తారు. తద్వారా పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యా శాఖాధికారులు కసరత్తు చేస్తున్నారు. కొన్నేళ్లుగా జిల్లా ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పడిపోయింది. గతేడాది పదోతరగతి ఫలితాల్లో జిల్లా 16వ స్థానంలో నిలిచింది. ఈసారి 10వస్థానం లోపు ఉండాలనే పట్టుదలతో జిల్లా విద్యాశాఖ ముందుకెళ్తోంది. ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఇప్పటి నుంచే దిశానిర్దేశం చేస్తోంది.

జిల్లా నుంచి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల నుంచి 12,890 మంది, ప్రయివేట్ పాఠశాలల నుంచి 10,887 మంది విద్యార్థులు చదువుతున్నారు.

6 నుంచి వంద రోజుల ప్రణాళిక

వంద రోజుల ప్రణాళిక డిసెంబరు ఆరో తేదీ నుంచి అమలు కానుంది. ఈలోగా విద్యార్థుల ప్రతిభా పాటవాలను అంచనా వేస్తున్నారు. వారిని ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజిస్తున్నారు. త్వరలో ఈ ప్రక్రియ పూర్తి కానుంది. విద్యార్థులను చదివించేటప్పుడు ఎ, బి కేటగిరి విద్యార్థులను ఒకలా చదివించడంతోపాటు, సి, డి కేటగిరి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. వీరికి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు ఏర్పాటు నిర్వహించనున్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు

పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. నెలాఖరులోగా నియోజకవర్గాలవారీగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు చేపట్టడంతోపాటు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం తాత్కాలిక షెడ్యూల్ ప్రకటించింది. పది పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు పాఠశాల విద్యాశాఖ ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో ప్రత్యేక వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. పాఠశాలల్లో అదనపు తరగతుల నిర్వహణతోపాటు మరికొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది.

మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు ★★★

రవిశంకర్, ప్రధానోపాధ్యాయులు, జువ్వలపాలెం గోకరాజు రంగరాజు హైస్కూల్

మండలంలో ప్రభుత్వ పాఠశాలలు తొమ్మిది ఉండగా ఇందులో పదో తరగతి పరీక్షలకు 633 మంది హాజరవుతున్నారు. డిసెంబరు 5న మెగా పేరెంట్స్ మీటింగ్ జరగనుంది. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలుకు విద్యాశాఖ సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులకు దీనిపై సూచనలు అందించాం. పదో తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు తీసుకుంటాం.

మెరుగైన ఫలితాలు సాధిస్తాం.. ★★★

డి.శ్రీనివాసరావు, కాళ్ల ఎంఇఒ-1

పది ప్రణాళికకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు దిశానిర్దేశం చేశారు. పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా తరగతులు నిర్వహిస్తాం. పదో తరగతి విద్యార్థులు ఇటీవల పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడంతోపాటు ఎప్పటికప్పుడు వారికి పరీక్షలు నిర్వహిస్తారు. డిసెంబరు ఆరో తేదీ నుంచి 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నాం.

అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం పరిశీలించారు. నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజుతో పాటు మంత్రి మోటార్ సైకిల్‌పై తిరిగారు. ముందుగా గౌడ, శెట్టి బలిజ కళ్యాణ మండపం నిర్మాణాన్ని పరిశీలించారు. రెండో స్లాబ్ కూడా బాగా వేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను కోరారు. టిడ్కో ఇళ్లు, మున్సిపల్ పార్కు, ఎన్‌టిఆర్ మున్సిపల్ కళాక్షేత్రం పనులను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ విజయ సారథికి తగు సూచనలు ఇచ్చారు. టిడిపి నాయకులు జివి, పెచ్చెట్టి బాబు, పొట్నూరి శ్రీనివాస్, మహమ్మద్ జానీ, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

కృష్ణానది ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలపై జగన్ ప్రస్తుతం మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించడంలా ఉందని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఐదేళ్ల అధికారం ఇస్తే అప్పుడు జగన్ ఎక్కడ నిద్రపోయారని మంత్రి కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మంత్రి ప్రశ్నించారు. జల వనరులపై ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అధికారంలో ఉన్నప్పుడు ఏమైందని ప్రశ్నించారు. అసలు కృష్ణా జలాలపై కెడబ్ల్యుడిటి-2 వేయడానికి కారకుడు జగన్ అన్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత కృష్ణా జలాలు ఎపి వాటాగా 512 టిఎంసిలు, తెలంగాణ వాటాగా 299 టిఎంసిలు వాడుకునే విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడింది చంద్రబాబు అన్నారు. 2020 అపెక్స్ కౌన్సిల్‌లో కెసిఆర్ కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ కుడి కాలువ, ఎస్ ఆర్ బి సి వంటి ఆంధ్ర వాడుకునే అన్ని ప్రాజెక్టుల నీటి వాడకంపై పున్ణసమీక్ష చేయమంటే జగన్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. రాయలసీమలో 102 ప్రాజెక్టులు ఫ్రీ క్లోజర్ చేసి ద్రోహం చేసింది జగనే అన్నారు. రాయలసీమ రతనాల సీమగా మండు వేసవిలో కూడా జలాశయాలు జలకళతో ఉన్నాయంటే చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు.

కౌలు రైతులకు సుఖీభవ ఇవ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆరుగాలం కష్టించి ఆ భూమిలో పనిచేసిన వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇటుకులగుంటలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన రైతు భరోసా నిధులు వాస్తవ సాగుదారులకు అందలేదని నిజానికి వాస్తవ సాగుదారులందరూ కౌలు రైతులేనని, కౌలు రైతులకు రైతు భరోసా అందకపోతే వారి పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు భరోసా వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకూ రాష్ట్రంలో విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని, ప్రజాసంఘాల కార్యకర్తలందరూ పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు పాలుపూరి సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా నాయకులు పి.సత్యవతి, సిఐటియు మండల కో కన్వీనర్, మిడ్ డే మీల్స్ జిల్లా కార్యదర్శి కె.నాగమణి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి, వ్యకాస మండల ఉపాధ్యక్షులు పిలగాది నాయుడు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జ్వర బాధితులకు డిఎంహెచ్ఒ పరామర్శ

ప్రజాశక్తి - ఉండి

ఇటీవల వైరల్ జ్వరాలతో కలకలం రేపిన మండలంలోని ఉప్పులూరు గ్రామంలో వైరల్ జ్వర బాధితులను జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ జి.గీతాబాయి శనివారం పరామర్శించారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య సమస్య గురించి ఆరా తీసి మురుగు బోదెలను పరిశీలించారు. ఈ సందర్భంగా గీతాబాయి మాట్లాడుతూ గ్రామంలోని డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు చేరి వైరల్ జ్వరాలు వస్తున్నాయని తెలిపారు. తక్షణం పారిశుధ్య నివారణ చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ శ్రీనివాస్‌కు ఫోన్లో సూచించారు. గ్రామంలో వైరల్ జ్వరాలు ప్రస్తుతం అదుపులోకి వచ్చాయని, ఎవరైనా జ్వరంతో బాధపడితే వెంటనే తమ సిబ్బందికి తెలియజేయాలని, జ్వరాల పట్ల నిర్లక్ష్యం వహిం చకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాలుగు రోజుల నుంచి గ్రామంలో యండగండి పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడుతుందని, ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి యర్రా దుర్గారావు, జిల్లా మలేరియా అధికారి వి.క్రాంతికుమార్, సబ్ యూనిట్ అధికారి ఎఎస్ఎన్.మూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారి బెన్నీ సామ్యూల్ రాజ్ పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న డిఎంహెచ్ఒ

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు : జెసి

ప్రజాశక్తి - భీమవరం

అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జెసి అందరికీ ఇల్లు పథకంలో భాగంగా జిల్లాలోని ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, డిటిలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకూ జిల్లాలో సుమారు 1,453 ఫ్లాట్లు తనిఖీ చేసి గుర్తించడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో 5,423 మంది దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. డిఆర్‌ఒ బి.శివన్నారాయణ రెడ్డి, ఇడిఎం కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారులకు శిక్షణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా తాడేపల్లిగూడెం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యాన స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రజానాట్యమండలి కళాకారులకు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ప్రజానాట్యమండలి అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1943లో స్థాపించబడిన ఒక సాంస్కృతిక సంస్థ అని, ఇది సామ్యవాద సిద్ధాంతాల ఆధారంగా ప్రజల సమస్యలను వీధి నాటకాలు, పాటలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి కృషి చేస్తుందన్నారు. అఖిల భారత మహాసభలు జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కళాకారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు షేక్ వల్లీ, రంగా, ఉమ్మడి పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

రేపు జిల్లా క్రికెట్ బాలుర జట్ల ఎంపికలు

ప్రజాశక్తి - వీరవాసరం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈనెల 24న అండర్-14, అండర్-17 బాలుర క్రికెట్ జట్ల ఎంపికలు జరుగుతాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శులు కె.అలివేలుమంగ, డి.సునీత, కె.దుర్గాప్రసాద్, పిఎస్ఎన్.మల్లేశ్వరరావు శనివారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలు ఏలూరు దగ్గర వంగూరు ఎఎన్ఎం క్రికెట్ అకాడమీ గ్రౌండ్స్‌లో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకల్లా రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు సెలెక్షన్స్ ఆర్గనైజర్ రమేష్ రాజు 9885324848ను సంప్రదించాలన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - గణపవరం

ఐసిడిఎస్ తాడేపల్లిగూడెం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి టి.లక్ష్మీ సరస్వతి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గణపవరం 7, కొమ్ముగూడెం 3, అమ్రుతపురం ఇడబ్ల్యుఎస్ బిళ్లగుంట ఎస్‌సి, చింతలలంక బిసి ఎ, ముక్తేపురం ఒసి, ముదునూరు ఎస్‌సి పోస్టులకు దరఖాస్తులు ఈనెల 28వ తేదీకల్లా తాడేపల్లిగూడెం కార్యాలయంలో అందజేయాలని చెప్పారు.

ఆకివీడు : ఆకివీడు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకు అర్హులైన వారు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి వాణి విజయరత్నం కోరారు. దరఖాస్తుదారుడు ఆ గ్రామానికి చెంది, వివాహితులైన వారు మాత్రమే అర్హులన్నారు. వయస్సు 2025 జులై ఒకటో తేదీ నాటికి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్యలో ఉండాలన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి ఉండాలన్నారు. అంగవైకల్యం అతి తక్కువ శాతం కలిగిన వారిని మాత్రమే పరిశీలిస్తామన్నారు. అర్హులైన వారు బొండాడపేట 2, ఎన్ఆర్‌పి అగ్రహారం 1, కాళ్ల 5, మహదేవపట్నం 3, 7, విస్సాకోడేరు 7, ఆకివీడు 16, పెదపుల్లేరు 1, మోగల్లు 2వ నెంబరు గల కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఈ ఖాళీలు భర్తీ చేస్తామని ఆమె ప్రకటించారు. వివరాలకు ఆకివీడు ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించవచ్చునన్నారు.

స్కూటీ దరఖాస్తులకు గడువు పెంచాలి

విసాస్ అధ్యక్షుడు నటరాజ్

ఆకివీడు : వికలాంగుల మూడు చక్రాల పెట్రోల్ స్కూటీల ఉచిత పంపిణీకి ప్రకటించిన దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ డిసెంబర్ నెలాఖరు వరకు పెంచాలని వికలాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి నటరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకునేందుకు సమయాన్ని ప్రకటించిందన్నారు. అయితే వారికి అవసరమైన కొత్త సదరం, ఆదాయం, కులం, ఎల్ఎల్ఆర్, లైసెన్స్, విద్యాసంస్థల నుంచి సర్టిఫికెట్లు, తదితర సర్టిఫికెట్లు, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్, సంతకాలు వంటి వాటికి సమయం చాలటం లేదన్నారు. అధికారులు సకాలంలో దొరక్క, సర్వర్లు అందక తదితర సమస్యలతో సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ గడువు డిసెంబర్ నెల వరకు పెంచాలని కోరారు.

బిఆర్ఎంపి హైస్కూల్‌లో క్లస్టర్ కాంప్లెక్స్

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని బిఆర్ఎంవి హైస్కూల్లో క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ శనివారం జరిగింది. పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ల వీరస్వామి, శర్మ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్‌ను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఎ వన్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థిని గుర్తించి వారికి రెమిడీయల్ టీచింగ్ ఇవ్వాల్సిందిగా కోరారు. డిసెంబర్ 5న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ అత్యంత వైభవంగా నిర్వహించడం, వచ్చేనెల సాధించవలసిన విద్యాసామర్థ్యాలు గూర్చి, ఒలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు నింపాలని కోరారు. క్లస్టర్ కాంప్లెక్స్ హెచ్ఎం ఝాన్సీ లక్ష్మీబాయి, సెక్రటరీ రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు రమాదేవి

ఉండి: ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి యోగ పోటీలకు హెచ్.రమాదేవి ఎంపికయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని చెరుకువాడ హైస్కూల్లో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న రమాదేవి యోగాసన పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రానున్న జనవరి మాసంలో గోవాలో నిర్వహించబోయే జాతీయస్థాయి యోగ పోటీలలో రమాదేవి పాల్గొంటున్నారని విశ్రాంతి ఉపాధ్యాయులు, ఉండి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, ఉండి మానవత సేవా సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం ద్వారా పేదలకు సేవలు : ఎంఎల్ఎ

తణుకు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలియజేశారు. ఇటీవల తణుకు పట్టణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ఇప్పటి వరకు 663 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించడంతోపాటు 47 మందికి శస్త్రచికిత్సలు చేసినట్లు తెలిపారు. తణుకు నియోజకవర్గంలోని తణుకు పట్టణంతోపాటు తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల నుంచి సుమారు 2 వేల మంది ఈ వైద్యశిబిరంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : ఎంపిటిసి

ఆచంట: మొంథా తుపాను రైతులను కోలుకోలేని దెబ్బతీసిందని ఎంపిటిసి సభ్యులు బొక్క లీలా సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ తుపాను కారణంగా పంట నష్టం అంచనాలు పూర్తయి సుమారు 15 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి పరిహారం మాత్రం మంజూరు కాలేదని ధ్వజమెత్తారు. దీంతో అన్నదాతలు దిక్కుతోచ్చని స్థితిలో ఉన్నారని, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అగౌరవపరుస్తున్నారని వాపోయారు. ఎంపిడిఒ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు పారదర్శక సేవలను అందించే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఎర్రగుప్పల నాగరాజు, తాళం శ్రీనివాసరావు, తహశీల్దార్ జి.కనకరాజు, ఎఒ పూర్ణబాబ్జి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ పునరుద్ధరించండి

వినియోగదారుల రాష్ట్ర సహాధ్యక్షులు బొబ్బిలి

ప్రజాశక్తి - ఆకివీడు

బిఎస్ఎన్ఎల్‌ను పునరుద్ధరించి సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడాలని వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య సహాధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల ఆ సంస్థ ప్రజల విశ్వాసం కోల్పోతోందన్నారు. ఐడియా, జియో వంటి అనేక ప్రయివేట్ సంస్థలు రేట్లు పెంచి అధిక లాభాలతో ముందుకు వెళ్లిపోతున్నాయన్నారు. వాటిని నిలువరించాల్సిన అవసరం ఉందని, ఆమేరకు బిఎస్ఎన్ఎల్ ధరలు తగ్గించడం అందరికీ ఆనందం కలిగించిందన్నారు. అయితే తగ్గిన ధరలకు అనుగుణంగా సేవలు ఉండాలన్నారు. రూ.1825లకు 365 రోజులు 2 జిబి నెట్వర్క్ ఇస్తానని ప్రకటించిన సంస్థ కనీసం నెట్వర్క్ లేకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వ తీరు మారకుంటే సంస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

వాతావరణంలో మార్పులు..!

రైతు గుండెల్లో అలజడి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో తుపాను, వర్షాలకు తరచూ నష్టపోతున్నామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. చేతికి వచ్చిన పంట కోత కోసి, ధాన్యం ఆరబోసి రైస్ మిల్లుకు తరలించాలని రైతులు ఒకపక్క పనుల్లో నిమగ్నం కాగా వాతావరణ శాఖ అధికారులు అధిక వర్షాలు కురుస్తాయని హెచ్చరికల నేపథ్యంలో రైతు గుండెల్లో అలజడి ప్రారంభమైంది. మొన్న మొంథా తుపాన్‌కు నష్టపోగా, మరలా ఎటువంటి నష్టం వాటిల్లుతోందోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తుపాను కారణంగా ధాన్యం నల్లమచ్చ వచ్చి పంట దిగుబడి తగ్గిందని రైతులు చెబుతున్నారు. ములిగే నక్క పై తాటికాయ పడినట్టు తుపాన్ వస్తుందన్న భయంతో ధాన్యం ఒబ్బిడి చేసేందుకు రైతులు పనుల్లో నిమగ్నమయ్యారు. వరుణ దేవుడు కనికరిస్తే పంటకు పెట్టిన పెట్టుబడి వస్తుందని, లేనిపక్షంలో అప్పులు బాధలు ఎక్కువ అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ధాన్యం ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని, విద్యకు ప్రోత్సాహం అందించాలని లయన్స్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ విద్యా ప్రోత్సాహం శనివారం కడియద్ద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ కొత్త సుభద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్స్ సుభాష్ బాబు, జిల్లా గవర్నర్ లయన్స్ ఎన్.పాపారావు నాయుడు పిలుపు మేరకు విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ అందించారు. జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి బి.శారద విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ అందజేశారు. పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్స్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ లయన్స్ సేవలు పట్టణ పరిధిలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా గవర్నర్ లయన్స్ పాపారావు నాయుడు ప్రత్యేక శ్రద్ధతో జిల్లా టీం స్పాన్సర్‌తో జిల్లా వ్యాప్తంగా ఉచిత బుక్స్ పంపిణీ చేపట్టారన్నారు. మాజీ డివైఇఒ ఎం.వెంకట్రామయ్య మాట్లాడుతూ చిన్నారుల విద్యకు యువత సహకారం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సేవలు అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల విద్యకై ప్రభుత్వం అనేక ప్రోత్సాహాలు అందిస్తుందని, అలానే లయన్స్ క్లబ్ సేవలు విద్యార్థులకు అందడం మంచి పరిణామమన్నారు. లయన్స్ కొత్త సుభద్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్ సభ్యులు

న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి

ఐలు రాష్ట్ర అధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్

తణుకు: న్యాయవాదులకు మెడికల్ ఇన్సూరెన్స్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఐలు రాష్ట్ర అధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తణుకు బార్ అసోసియేషన్ హాల్‌లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యాన జిల్లా కమిటీ సమావేశం జి.విజయభాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 వేల న్యాయవాదులు ఉన్నారని, వారందరికీ మెడికల్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలన్నారు. ప్రతీ మండల పరిధిలో ఒక కోర్టును ఏర్పాటు చేయాలని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే ఉపకార వేతనాలు గత రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కామన మునిస్వామి, కౌరు వెంకటేశ్వర్లు, ఎం.ఈశ్వరయ్య, కెఎల్.సత్యవతి, పి.పెద్దిరాజు, పి.లక్ష్మీ పి.లలితకుమారి, పి.మణికంఠ పాల్గొన్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

పెనుమంట్ర: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న మానవత స్వచ్ఛంద సంస్థ మండల స్థాయి శాఖల ఆధ్వర్యాన టెన్త్ చదువుతున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సంస్థ జిల్లా ప్రతినిధి, విశ్రాంత అధ్యాపకులు కొత్త సత్యనారాయణ మూర్తి శనివారం ఇక్కడ తెలిపారు. ఈ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంకు సంబంధించి ప్రతి మండల శాఖకు జిల్లా కమిటీచే స్పాన్సర్ చేయబడిన రెండు విద్యాసంస్థలకు ప్రోత్సాహక బహుమతులను పంపించడం జరిగిందన్నారు. నవంబర్ 20తో పాఠశాలల విద్యార్థులకు పరీక్షలు ముగిసినందున ప్రతి మండల శాఖ వారు రెండు విద్యాసంస్థల్లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించాలని తెలిపారు.

ఉపాధి హామీ జాబ్ కార్డుల తొలగింపు

ఉండి: ఉపాధి హామీ చట్టంలో గత ఐదు సంవత్సరాల నుంచి పనిని సద్వినియోగం చేసుకోని, వేరే చోటికి వలస వెళ్లిన వారి జాబు కార్డులను తొలగించే కార్యక్రమాన్ని మండలంలోని పెదపుల్లేరు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు జాబ్ కార్డులు ఇచ్చి పనిదినాలు కల్పించడం ద్వారా వారిని ఆదుకోవచ్చున్నారు. కానీ కొంతమంది కార్డు తీసుకుని పనికి రాకుండా ఉన్నారని, అటువంటి సద్వినియోగం చేసుకోని జాబ్ కార్డులను తొలగించి అర్హులైన నిరుపేదలకు నూతనంగా జాబు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెదపుల్లేరు గ్రామ టిడిపి అధ్యక్షులు నడింపల్లి సత్యనారాయణ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి

216 హైవేపై బంధువుల ఆందోళన

నరసాపురం: నరసాపురం ఏరియా ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి చెందాడంటూ ఆరోపిస్తూ శనివారం సాయంత్రం బంధువులు 216 హైవేపై ఆందోళన చేపట్టారు. మొగల్తూరుకు చెందిన మన్నే ఫణింద్ర(21) పాలకొల్లులోని ఓ ప్రయివేట్ సంస్థలో పనిచేస్తారు. శనివారం మధ్యాహ్నం పాలకొల్లు నుండి మొగల్తూరు వెళ్తుండగా నరసాపురం లాకు సమీపంలోని ఇసుక ర్యాంపు వద్ద బొలేరో వాహనం ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. వెంటనే బంధువులు, కుటుంబ సభ్యులు నరసాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అయితే ఆస్పత్రిలో వైద్య సిబ్బంది సరిగ్గా పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం చేయడంతో భీమవరం తీసుకెళ్లారు. ఫణింద్రకు ఆక్సిజన్ ఏర్పాటు చేయకపోవడంతో ఆసుపత్రికి తీసుకుని వెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. దీంతో మృతదేహంతో ఆస్పత్రికి తీసుకొచ్చి కొద్దిసేపు ఆందోళన చేపట్టారు. అనంతరం టెంపుల్ ల్యాండ్ వద్ద 216 రహదారిపై బంధువులతో కలిసి ఆందోళన చేపట్టారు. సుమారు గంటపాటు ఆందోళన చేయడంతో నరసాపురం-మొగల్తూరు రోడ్లో పెద్ద ఎత్తున్న ట్రాఫిక్ జామైంది. నరసాపురం డిఎస్‌పి డాక్టర్ జి.శ్రీవేద ఆదేశాలతో సిఐ జి.దుర్గాప్రసాద్, ఎస్ఐ జయలక్ష్మి ఆందోళనకారులతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. ఎంతకీ ఆందోళన కారులు ధర్నా విరమించకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సంఘటనా స్థలానికి వచ్చారు. జరిగిన విషయాన్ని మృతుడి బంధువుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. దీంతో ట్రాఫిక్ క్లియరైంది. రోడ్డు ప్రమాదంపై పట్టణ ఎస్ఐ సిహెచ్ జయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్‌టిఆర్ వైద్య సేవలు పున: ప్రారంభం

భీమవరం టౌన్: పేద రోగులకు ఎన్‌టిఆర్ వైద్య సేవల పేరుతో ప్రభుత్వం అందించే ఉచిత సేవలను స్థానిక వర్మ హాస్పిటల్‌లో శనివారం నుండి పున: ప్రారంభించినట్టు హాస్పిటల్ సూపరింటెండెంట్ ఐఆర్‌కె.వర్మ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు గమనించి ప్రభుత్వం అందించే వైద్య సేవలను వినియోగించాలని కోరారు.

దాతల సహకారంతో తాత్కాలిక వంతెన

సర్పంచి డొక్కు సోమేశ్వరరావు

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామంలోని కాలనీలో దాతల సహకారంతో తాత్కాలిక వంతెన అభివృద్ధి పనులు పూర్తయినట్లు గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు శనివారం తెలిపారు. కాలనీలోకి వెళ్లడానికి ఈ వంతెన వేలాది మంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జికెఎఫ్ సోదరులు కనుమూరు రామకృష్ణంరాజు, గోపాలరాజులు రూ.3 లక్షలతో తాత్కాలిక వంతెన నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కనుమూరు రామకృష్ణంరాజు, గోపాలరాజులను సర్పంచి సోమేశ్వరరావు అభినందించారు.

దాతల సహకారంతో నిర్మించిన తాత్కాలిక వంతెన

దాత సహకారం మరువలేనిది : ఎంఎల్ఎ

వినతి అందజేస్తున్న అఖిలపక్షం నేతలు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం పంచాయతీ నూతన భవన నిర్మాణానికి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ దెందుకూరి ప్రసాద్‌రాజు రూ.65 లక్షలు, ఇందిరమ్మ కాలనీలో వాటర్ ఫౌండేషన్ ఏర్పాటుకు రూ.20 లక్షలు, హరిజన పేటలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ.20 లక్షలు విరాళం ప్రకటించటం పట్ల ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సభకి గ్రామ సర్పంచి మూరా అలంకారం అధ్యక్షత వహించారు. పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరటంతో భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా ప్రసాద్ రాజు ముందుకు వచ్చి సొంత నిధులు అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందించవలసిన విషయమని అన్నారు. గ్రామసభలో గణపవరం మండలాన్ని ఏలూరు జిల్లాలో కలపాలని అఖిలపక్షం నాయకులు, ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నాగవేణిని సన్మానిస్తున్న గ్రంథాలయ కమిటీ సభ్యులు

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి - నరసాపురం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొప్పర్రు గ్రామంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కమిటీ సభ్యులు పోలిశెట్టి రమేష్ ఆధ్వర్యాన నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి లైబ్రేరియన్ కెజెఎస్ఎల్.కుమారి విచ్చేశారు. విద్యార్థులు పుస్తకాలను నిరంతరం చదవడం వల్ల విజ్ఞానం మరింత పెరుగుతుందన్నారు. హెచ్ఎం ఉప్పుగంటి రాజశ్రీ సాహిత్య అకాడమిలో బహుమతి పొందిన రచనలు, వందేళ్ల నాటి తెలుగు కథ, జాతీయ కథలు, వ్యక్తిత్వ వికాసం పుస్తకాలను ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్ సోదరి నాగవేణి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నల్లి వరలక్ష్మి, కమల కుమారి, సుదీర్ మోహన్, సూర్యంబాబు, అమ్మాజీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి విరాళం

మొగల్తూరు: పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుని పితాని ఇందిర అన్నారు. మండలంలోని కేపీ పాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి డాక్టర్ మేళం పాండు రంగారావు, యతి రాజ వల్లి తాయారు దంపతులు పాఠశాలకు అవసరమైన సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి శనివారం సాయంత్రం రూ.5 లక్షల చెక్కును హెచ్ఎం ఇందిరకు అందించారు. దాత కుమారులు సతీష్ బెనర్జీ, ప్రసన్న దంపతులు, నాగ చంద్రశేఖర్, నీలిమ దంపతులు, అల్లుడు పులపర్తి దుర్గాప్రసాద్, కుమార్తె పద్మ లావణ్య, మనుమడు హర్షిత్ చేతుల మీదుగా అందించారు.

పేరు మార్పు/సవరణ

నా కుమార్తె యరకరాజు లిఖిత లాస్య వర్మ D/o యరకరాజు రఘు రామ వర్మ, నివాసం : డోర్ నెం. 4-32, ఉయ్యాల స్తంభాల వీధి, కొణితవాడ, పశ్చిమగోదావరిజిల్లా.

ప్రస్తుతం నా కుమార్తె ఆధార్‌లో ఆమె పేరు **యరకరాజు లిఖిత లాస్య వర్మ** అని నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం మార్పు చేయగా **యరకరాజు లిఖిత లాస్య ప్రియాంక D/o యరకరాజు రఘు రామ వర్మ (YARAKARAJU LIKHITHA LASYA PRIYANKA D/O YARAKARAJU RAGHU RAMA VARMA)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నాకుమార్తె పేరు **యరకరాజు లిఖిత లాస్య ప్రియాంక** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

MUNICIPAL CORPORATION, ELURU

TENDER NOTICE No.207/General/2025-26, Dated.22.11.2025

The Commissioner, Municipal Corporation, Eluru inviting tenders from the interested, eligible Contractors for **"Providing 200 MM dia HDPE Pipe Lines, Providing CC Drains and Culverts and Providing Retianing Wall in Eluru Municipal Corporation"** with an amount of Rs.171.67 Lakhs for 6 works.

Last date for receipt of application towards tender schedule is 28.11.2025. Last date of receipt of tenders is 29.11.2025. Further details can be known from this office detailed tender notice or Contact Commissioner, Municipal Corporations, Eluru, Eluru District (Phone/Fax: 08812-232101.)

Sd/- Commissioner, Municipal Corporation, Eluru.

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.92/2025 in E.P.No.21/2023 in O.S.No.175/2019

Between:
వీరవల్లి లక్ష్మి నరసమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరఫున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు, ప.గో.జిల్లా.
భీమవరం
తేది.28-11-2024 సెల్: 9849919010

NOTICE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), TADEPALLIGUDEM
I.A.No.1191/2025 IN O.S.No.110/2016

Between:
1.Parimi Padmasri ... Petitioner/ Plaintiff
And
1.Parimi Venkata Rao (died)
2.Parimi Krishna Rao (died) and others ...Respondents/Defendants

To
Respondent 7 :
7. Parimi Priyanka, D/o. Krishna Rao, Age 31 years, Hindu, Female, D.No.4-38, Pedatepalli village, Tadepalligudem Mandal, TPG-PJCJC.

Please take notice that the above suit is filed by the petitioner/plaintiff against the respondents/defendants. The matter is posted for the appearance of the above respondent/defendant No.7 on dt. 28-11-2025 from 10.30 A.M. onwards, on which day you may appear in person or through your advocate and file your objections/pleadings if any. Otherwise, the matter will be adjudicated according to law in your absence.

G.Syama Prasad Mukherjee, N. Surya Mani,
Advocates, Tadepalligudem.
Tadepalligudem.
Date: 22-11-2025

పాసు పుస్తకం పోయినది

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, చిల్లబోయినపల్లి గ్రామానికి చెందిన కండెపు వెంకట లక్ష్మి, భర్త వెంకటేశ్వరరావు అను ఆమె యొక్క రైతు వారి పాసు పుస్తకం ఖాతా నెంబరు 703 పుస్తకం నెంబరు 712197 గల పాసు పుస్తకం చిల్లబోయినపల్లి గ్రామం నుండి ముసునూరు గ్రామానికి జిరాక్స్ నిమిత్తం వెళ్లి వస్తుండగా, మార్గమధ్యంలో జారి పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సునకు తెలియచేయగలరు.

కండెపు వెంకటలక్ష్మి, భర్త వెంకటేశ్వరరావు ముసునూరు మండలం, చిల్లబోయినపల్లి గ్రామం, సెల్: 6303349769.

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.94/2025 in E.P.No.23/2023 in O.S.No.9/2019

Between:
వీరవల్లి లక్ష్మి నరసమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరఫున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు, ప.గో.జిల్లా.
భీమవరం
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.95/2025 in E.P.No.24/2023 in O.S.No.7/2019

Between:
వీరవల్లి వెంకట నాగమణి అనే శ్రీరేఖ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరఫున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు, ప.గో.జిల్లా.
భీమవరం
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ మొదటి అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, భీమవరం
E.A.No.93/2025 in E.P.No.22/2023 in O.S.No.11/2019

Between:
కడలి సింహాద్రమ్మ ...DHR
మరియు
వీరవల్లి కనకారావు వగైరాలు ...JDR
JDR No.2 : వీరవల్లి కనకారావు, తండ్రి గోగేశ్వరరావు, H.No.14-59, గణపవరం గ్రామం, గణపవరం మండలం, ప.గో.జిల్లా-534198.

DHR తరఫున వేసిన ప్రకటన

పై నంబరు EP లో మీరు JDR No2 గా ఉన్నారు మీకు శ్రీకోర్టు వారు జారీ చేసిన నోటీసులు అమలు కానందున ఈ ప్రకటన ద్వారా JDR No.2 గా యున్న మీరు ది.05-12-2025 తేదీన ఉదయం గం.10.30 లకు శ్రీకోర్టు భీమవరం వారి యెదుట హాజరై DHR చేసిన EP పై అభ్యంతరములు తెలియచేయనిచో JDR కి వ్యతిరేకముగా ఏక్సపార్టీ చేసి తదుపరి చర్యలు శ్రీకోర్టు వారు తీసుకొందురని ఇందుమూలముగా తెలియచేయడమైనది
(By the Order of the Honourable Court)

యామజాల సత్యనారాయణమూర్తి
అడ్వకేటు, పొలమూరు, ప.గో.జిల్లా.
భీమవరం
తేది.28-11-2024 సెల్: 9849919010

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి ప.గో.జిల్లా, ఏలూరు వారి కోర్టులో
E.P.5/2017 in O.S.125/2011

Between:
కిలారు చంద్రశేఖర్‌రావు (Died),
శ్రీమతి దుద్దుంపూడి లక్ష్మీవెంకటప్రసన్న,
శ్రీమతి చిలకలపూడి అనురాధ ...DHRs
And
గుత్తా కౌశలేంద్రరావు ...JDR/ప్రతివాది

పై నంబరు గ్రంథములో డిక్రీ బాకి వసూలు కొరకు JDR/ప్రతివాది సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో ఈ క్రింది షెడ్యూలు దాఖలాస్తి రాస్తిని, పైకోర్టు వారి ఎదుట ది.8-12-2025వ తేదీ, ఉదయం గం॥10-30 ని॥లకు వేలం వేయుదురు, వేలం పాటలో యావన్మంది పాల్గొని పాడుకోవచ్చును.

షెడ్యూలు

అయిటం నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, చాటపర్రు గ్రామ పంచాయతి, చాటపర్రు గ్రామంలో గల Ac 5-67 సెంట్లు లో R.S.No.691/1B లో – Ac 1-29 సెంట్లు భూమికి హద్దులు
తూర్పు: అరిగెళ్ళ వీరయ్య వగైరాల భూమి
దక్షిణం: ఇరిగేషన్ కెనాల్
పడమర: గుత్తా వెంకట కృష్ణారావు భూమి
ఉత్తరం: ఇరిగేషన్ కెనాల్
ఈ హద్దుల మధ్య Ac 1-29 సెంట్లు వేలం వేయించవలయును. ది.07-11-2025వ తేదీన కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
DHR విలువ రూ.907200/-
అమీనా విలువ రూ.3916000/-

ఈ శ్రీనివాస బాబు
అడ్వకేట్, ఏలూరు.
ఏలూరు
తేది.22-11-2025 సెల్: 9440188498